జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం | 1 | నవంబర్ | 2026 • పేజీలు : 11

కొత్తపేటలో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

- దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కేంద్రాల్లోనే విక్రయించాలి
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ఎండపల్లి, అక్టోబర్ 31, ప్రజాజ్యోతి మండలంలోని కొత్తపేట గ్రామంలో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు పండించిన పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని, కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు

మిగతా 2 లో...

విధుల నిర్వహణలో నిర్లక్ష్యం..

- కోరుట్ల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ సస్పెన్షన్
- ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు..
- ఆసుపత్రి సిబ్బందిలో సగం మందికి ఒకేసారి సెలవులు మంజూరు
- ఆకస్మిక తనిఖీలో వెలుగులోకి వచ్చిన పరిపాలనా లోపాలు
- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ చర్యలు



కోరుట్ల, అక్టోబర్ 31 ప్రజాజ్యోతి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ స్పష్టం చేశారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, ఆసుపత్రి పరిపాలనా పర్యవేక్షణలో వైఫల్యం, ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం వంటి కారణాలతో కోరుట్ల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి. సునీతారాణిని తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఆకస్మిక తనిఖీలో గైర్హాజరు గుర్తింపు

అక్టోబర్ 31న జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కోరుట్ల ఏరియా ఆసుపత్రిని సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి. సునీతారాణి సంబంధిత సమర్థ అధికారి నుంచి ఎలాంటి ముందస్తు అనుమతి పొందకుండా విధులకు గైర్హాజరైనట్లు గుర్తించారు. ఆసుపత్రి నిర్వహణ బాధ్యతలు చేపట్టాల్సిన ఉన్నతాధికారే అనుమతి లేకుండా విధులకు దూరంగా ఉండటాన్ని ఉత్తర్వుల్లో తీవ్రంగా పరిగణించారు.

సగం మంది సిబ్బందికి ఒకేసారి సెలవులు

ఆసుపత్రిలో సిబ్బంది సెలవుల మంజూరు విషయంలోనూ పర్యవేక్షణ లోపాలు

మిగతా 2 లో...

యూడీఐడీ దరఖాస్తులను పెండింగ్ ఉండవద్దు

- సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్
- హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ – 31 (ప్రజాజ్యోతి) యూడీఐడీ దరఖాస్తుల పెండింగ్ లేకుండా వేగంగా పరిష్కరించాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ ఆదేశించారు.యూడీఐడీ దరఖాస్తులు, విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ అంశంపై సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ శనివారం జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు, వైద్యులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూడీఐడీ దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలని సూచించారు. సెర్ప్ నుంచి అన్ని జిల్లా దవాఖానలకు పంపిన వైద్య పరీక్షల యంత్రాలు పూర్తి స్థాయిలో వినియోగించాలని సూచించారు. వైకల్య నిర్ధారణ పరీక్షలు వచ్చే వారికి అన్ని పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వచ్చిన రోజే పూర్తి స్థాయిలో

మిగతా 2 లో...

దీపావళి కానుకగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు

- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) : దీపావళి కానుకగా నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తున్నామని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు.గృహ నిర్మాణ శాఖ ఆద్వర్యంలో శనివారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ జంగుల పల్లిలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్, ఇంటి తాళం చెవులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఎలాంటి కనీస వసతులు కల్పించకుండా గత ప్రభుత్వ హయాంలో లోతట్టు ప్రాంతంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి వదిలిస్తే అంతకు రెట్టింపు ఖర్చు చేసి కరెంట్,నీటి సరఫరా,రోడ్లు తదితర మౌళిక వసతులు కల్పించి నివాస యోగ్యంగా మార్చామన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకే ఇప్పుడు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించి వారి సొంత ఇంటి కలను నెరవేర్చమని వెల్లడించారు. ఏ పార్టీ లో ఉన్నా పేదలకు న్యాయం జరగాలనే అభిమతంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామన్నామని,దేశ అవసరాలకు బొగ్గు,విద్యుత్ అందిస్తున్న రామగుండం

మిగతా 2 లో...

ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మాణ పనులు నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.
- కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ – ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి.

జగిత్యాల, అక్టోబర్ 31, ప్రజాజ్యోతి.మెట్పల్లి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్మాణంలో ఉన్న అదనపు తరగతి గదులు, వివిధ అభివృద్ధి పనులను శనివారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పాఠశాలలో చేపడుతున్న నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు

మిగతా 2 లో...

జన సురక్ష కార్యక్రమంలో మృతుడి కుటుంబానికి బీమా చెక్కు అందజేత

బీర్ పూర్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి): సారంగాపూర్ మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నిర్వాహకుల ఆధ్వర్యంలో జనసురక్ష ఆర్థిక అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ శేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ.. గ్రామీణులు ఆర్థిక విషయాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ బీమా పథకాలను విధిగా చేసుకోవాలని కోరారు. సైబర్ నేరాలు, అపరిచితుల ఫోన్ కాల్స్ , రహస్య సంకేతాల (ఓటీపీ) ద్వారా జరిగే మోసా ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం, గత రెండు నెలల క్రితం అనారోగ్యంతో మరణించిన కాటం భూమన్న (48) అనే వ్యక్తికి బీమా సౌకర్యం ఉండటంతో, అతని వారసురాలైన కాటం రాజమ్మకు రెండు లక్షల రూపాయల బీమా చెక్కును సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, గ్రామ కార్యదర్శి , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆపదలో వున్నా వాళ్లను ఆదుకుంటూన్నా ఎడమల బొజేందర్ రెడ్డి

గొల్లపెల్లి అక్టోబర్ 31 ప్రజాజ్యోతి గొల్లపల్లి మండలం మల్లన్నపేట్ గ్రామానికి చెందిన నస్పూరి లస్మయ్య కుమార్తె లక్షి ది నిరుపేద కుటుంబం లక్ష్మీ యొక్క కుమార్తె వివాహం ఇటీవల నిశ్చయం కావడం జరిగింది వారి ఆర్థిక పరిస్థితినీ స్థానిక నాయకుల ద్వారా సామాజిక సేవకులు ఎడమల భోజేందర్ రెడ్డి కి తెలపడంతో వెంటనే స్పందించిన సామాజిక సేవకులు ఎడమల భోజేందర్ రెడ్డి వారి వంతుగా 5000 రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది అలాగే విశ్వ బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు కట్ట వెంకట రమణ ప్రమాదశవత్తు కింద పడిపోవడం తో చేయి ఫక్చర్ కావడం తో రమణ ను పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిద్దెంకి మల్లారెడ్డి బిఆర్ఎస్ యూత్ నాయకులు అవారి చందు శంకర్రావు పెట్ గ్రామ ఉప సర్పంచ్ గుర్రం రంజిత్ రెడ్డి నాయకులు భీమా సత్యం బండారి శ్రీనివాస్ లక్కాకుల వినోద్ పొలస రాయమల్లు బండారి మహేష్ గుగ్గిళ్ళ నరేష్ లక్కాకుల మనోజ్ ఉల్లెంగుల గంగాధర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి...)

సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, కొనుగోళ్లలో పారదర్శకత పాటించి అర్హులైన రైతులందరికీ న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో అధికారులు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విధుల నిర్వహణలో నిర్లక్ష్యం..

(మొదటి పేజీ తరువాయి...)

ఉన్నట్లు తనిఖీలో గుర్తించారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందిలో దాదాపు సగం మందికి ఒకేసారి సెలవులు మంజూరు చేసినట్లు అధికారులు గుర్తించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు నిరంతరాయంగా కొనసాగాల్సిన పరిస్థితుల్లో ఇంత పెద్ద సంఖ్యలో సిబ్బందికి ఒకేసారి సెలవులు మంజూరు చేయడం వల్ల వైద్యసేవలకు అంతరాయం కలిగే అవకాశం ఉందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రోగులకు వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత విస్మరణ

ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రతిరోజూ అనేక మంది రోగులు చికిత్స కోసం వస్తుంటారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటం ఎంతో కీలకం. ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించే అధికారి ఆసుపత్రి పరిపాలనను పర్యవేక్షించడంతో పాటు, సిబ్బంది విధుల నిర్వహణను సమన్వయం చేయాలి. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర వైద్యసేవలు అందేలా చూడాలి. అయితే ఈ బాధ్యతల నిర్వహణలో నిర్లక్ష్యం చోటుచేసుకున్నట్లు జిల్లా కలెక్టర్ తనిఖీలో గుర్తించారు.

క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెన్షన్

తనిఖీలో వెలుగుచూసిన అంశాలు, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, పరిపాలనా పర్యవేక్షణలో వైఫల్యం, అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. సునీతా రాణిని తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న అధికారులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు వైద్యసేవలు అందించడంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకూడదనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు ఉత్తర్వుల ద్వారా స్పష్టమవుతోంది.

తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సస్పెన్షన్ అమలు

డాక్టర్ వి. సునీతారాణిపై చేపట్టిన క్రమశిక్షణ చర్యలు పూర్తయ్యే వరకు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. సస్పెన్షన్ కాలంలో జిల్లా కలెక్టర్ నుంచి ముందస్తు అనుమతి పొందకుండా ప్రధాన కార్యస్థానాన్ని విడిచి వెళ్లరాదని స్పష్టం చేశారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో బాధ్యతాయుతమైన పాలనకు ప్రాధాన్యం

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు సకాలంలో వైద్యం అందించడం ప్రభుత్వ వైద్య వ్యవస్థ ప్రధాన బాధ్యత. ఈ క్రమంలో ఆసుపత్రుల నిర్వహణ, సిబ్బంది హాజరు, విధుల పర్యవేక్షణ, రోగులకు నిరంతర వైద్యసేవలు అందించే విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో కోరుట్ల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌పై జిల్లా కలెక్టర్ తీసుకున్న సస్పెన్షన్ చర్య జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాఖ అధికారుల్లో చర్చనీయాంశంగా మారింది

యూడీఐడీ దరఖాస్తులను పెండింగ్ ఉండవద్దు

(మొదటి పేజీ తరువాయి...)

అన్ని పరీక్షలు చేసి పంపేలా సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసి ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ విద్యాలయాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ ఆరా తీసి విద్యార్థులకు అందేలా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాలయాల విద్యార్థులకు రెండు జతల యూనిఫాంల పంపిణీ పూర్తి అయిందని అధికారులు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో యూడీఐడీ దరఖాస్తులను సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 2025 మార్చి 1 నుంచి ఇప్పటి వరకు మొత్తం 3,590 యూడీఐడీ కార్డులు జారీ చేశామని వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శరత్, జీ జీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మాణ పనులు నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

కల్పించే లక్ష్యంతో చేపడుతున్న పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.అనంతరం కోరుట్ల మండలం కల్లూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో అదనంగా నిర్మిస్తున్న తరగతి గదులు, డార్మెటరీ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేలా నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం పాఠశాలలోని వంట గదిని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. వంటగదిలో నిల్వ ఉంచిన వంట నూనె ప్యాకెట్లు, ఇతర వంట సామగ్రి, నిత్యావసర వస్తువులను పరిశీలించి వాటి నాణ్యత, నిల్వ విధానాలపై ఆరా తీశారు. వంటగదిలో పరిశుభ్రత పాటించాలని, విద్యార్థినులకు అందించే ఆహార పదార్థాల నాణ్యత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు.అనంతరం విద్యార్థినులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ముచ్చటించి వారి చదువు, వసతులు, భోజన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ విద్యార్థినులకు నాణ్యమైన, రుచికరమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందించాలని అధికారులను ఆదేశించారు. భోజనం తయారీలో పరిశుభ్రత పాటించాలని, విద్యార్థినుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.విద్యార్థినులకు అందించే ఆహారంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూను తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణంతో పాటు విద్యార్థినులకు మెరుగైన విద్యా, వసతి సదుపాయాలు కల్పించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, డీఈఓ రాము, సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దీపావళి కానుకగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు

(మొదటి పేజీ తరువాయి...)

నగరం హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ లాంటి పట్టణాలకు ధీటుగా అభివృద్ధి చెందాల్సి ఉందన్నారు. తాము అధికారంలోకి వచ్చాక నవ నిర్మాణం ప్రారంభించామని అన్నారు. నవ నిర్మాణంలో భాగంగా అనేక అభివృద్ధి పనులతో పాటు 5500 మందికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, త్వరలో మహా నగరాల్లోని అపార్ట్మెంట్ తరహాలో ఇందిరమ్మ టవర్లు కూడా నిర్మించనున్నామని అన్నారు.ఇప్పటికే 1200 మందికి పట్టాలు ఇవ్వగా స్థలాలను క్రమబద్ధీకరిస్తూ మరో 11 వేల మందికి కూడా పట్టాలు ఇవ్వడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.సింగరేణి కార్మికుల సొంత ఇంటి కలను కూడా త్వరలోనే నెరవేర్చబోతున్నామన్నారు. రామగుండంలో రూ.50 కోట్లతో ఎ టి సి ,రూ.230 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ,రూ.12 కోట్లతో బాలుర జూనియర్ కళాశాల,మెడికల్ కళాశాలలో పి జి సీట్ల పెంపు,పారా మెడికల్ కాలేజీ ,నర్సింగ్ కాలేజీ లతో పాటు పి జి కళాశాలలో కూడా నూతన భవనాలు నిర్మిస్తూ విద్యా కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని రకాల రోగాలకు వైద్య చికిత్స అందుబాటులోకి తీసుకురావడంతో పాటు గుండె పోటు లాంటి అత్యవసర పరస్తితుల్లో కూడా చికిత్స కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సింగరేణి ఆసుపత్రిలో అందరి కోసం క్యాత్ ల్యాబ్ సౌకర్యం కూడా అందుబాటులోకి తీసుకువచ్చి వైద్య కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అసంపూర్తిగా నిర్మిస్తే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని పనులు పూర్తి చేయడంతో పాటు దాదాపు రూ 40 కోట్లు వెచ్చించి అవసరమైన నీటి సరఫరా,యు జి డి పైపు లు, విద్యుత్ లైన్లు,రోడ్లు ఏర్పాటు చేశామన్నారు.గ్యాస్ గోదాం నుండి ఒక రోడ్డ,మేడి పల్లి నుండి మరో రోడ్డు ఈ డబల్ బెడ్ రూమ్ కాలనీకి రావడానికి 20 అడుగుల వెడల్పుతో నిర్మిస్తున్నామని,త్వరలో ఈ ప్రాంతమంతా గొప్పగా అభివృద్ధి చెందుతుందన్నారు.రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణ శ్రీ మాట్లాడుతూ ప్రొసీడింగ్స్ అందుకున్న లబ్దిదారులే డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉండాలన్నారు. ఇతరులకు ఇవ్వకూడదని,ఇండ్లు ఖాళీ గా ఉంచకూడదని అన్నారు. ప్రజలు నివాసం ఉండడానికి వీలుగా సకల సౌకర్యాలు కల్పించామని అన్నారు.లబ్దిదారుల వివరాలు వెంటనే పి ఎం ఎ వై పోర్టల్ లో నమోదు చేస్తామని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ ఒక్కో బ్లాక్ కు 12ఇండ్ల చొప్పున 56 బ్లాకులు నిర్మించామని చెప్పారు .ఈ నిర్మాణం లో రామగుండం కార్పొరేషన్,ఆర్ అండ్ బి,ఎన్ పి డి సి ఎల్,రెవెన్యూ తదితర సంస్థలు సహకరించాయన్నారు.ఈ సందర్భంగా 633 లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య,కార్పొరేటర్లు వెంగళ బాపు,తహశీల్దార్ రవీందర్ రావు,ఎన్ పి డి సి ఎల్ డి ఇ ప్రభాకర్,ఆర్ అండ్ బి శాఖ డి ఇ రషీద్,ఎం ఎల్ ఎ సతీమణి మనాలీ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ

- జిల్లా కలెక్టర్ గరీమ అగ్రవాల్

ఎల్లారెడ్డి పేట అక్టోబర్ 31 ప్రజాజ్యోతి ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో తాసిల్దార్ ఆఫీస్ లో శనివారం రోజు ఆకస్మిక తనిఖీ చేశారు తహసీల్దార్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ సత్వర సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోకుండా వారి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని సూచించారు. కార్యాలయంలోని అధికారులు, సి బ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించ డంతో పాటు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ, ప్రజలకు అందిస్తున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాల కోసం, భూముల రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే అర్ జీదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో సేవలు అందించాలని స్పష్టం చేశారు. కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు.మండలంలో చేపడుతున్న భూముల రీ–సర్వే పనులను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖతో పాటు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించి సర్వే ప్రక్రియను పారదర్శకంగా, లోపాలు లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

మానవత్వం చాటుకున్న ఎల్లారెడ్డిపేట పోలీసులు

ఎల్లారెడ్డి పేట అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలో శనివారం ఒక మహిళకు రోడ్డుపై కుప్పకూలి బ్లూ కోర్టు పోలీసులు శాఖ సహాయం తో మహిళలకు తక్షణ ప్రథమ చికిత్స అందించారు .పోలీసులు ప్రజల రక్షణే కాదు ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం అందించడం కూడా తమ బాధ్యతల పోలీసులు మరొక సారి రుజువు చేసుకున్న పోలీసులు కానిస్టేబుల్ ప్రశాంత్ హోంగార్డ్ శ్రీనివాస్ చారి సహాయం చేసి అందించడం పలువురు అభినందించారు.

శ్రీ కృష్ణవేణి విద్యాలయంలో ఘనంగా "మాక్" ఎన్నికలు

చొప్పదండి, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి): శ్రీ కృష్ణవేణి విద్యాలయంలో శనివారం విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల ప్రక్రియ, బ్యాలెట్ బాక్స్ పైన అవగాహన కల్పిస్తూ "మాక్" ఎన్నికలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేయడం, ప్రచారం, ఓటింగ్ ప్రక్రియ, ఓట్ల లెక్కింపు వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలంటే ప్రజాస్వామ్య విలువలు విద్యార్థి దశ నుండి నేర్చుకోవడం ఎంతైనా అవసరం అని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఇంచార్జ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ వర్థంతి వేడుకలు

- కోనరావుపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులర్పించిన నాయకులు

కోనరావు పేట, అక్టోబర్. 31(ప్రజాజ్యోతి) కోనరావుపేట మండల కేంద్రంలో భారత మాజీ ప్రధానమంత్రి, దివంగత ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మానుక సత్యం నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొని ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా దేశ పాలనలో ఆమె పోషించిన పాత్ర, దేశ అభివృద్ధి కోసం తీసుకున్న నిర్ణయాలు, ప్రజా సంక్షేమం కోసం చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. దేశ సమగ్రత, ఐక్యత, అభివృద్ధి కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ చేపూరి గంగాధర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్లు అజీమ్ పాషా, బా శెట్టి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాస రవీందర్, అతికం శ్రీనివాస్, పెంతల శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు ముదాం ప్రదీప్, దర్ర రవి, రవీందర్ రెడ్డి, కుమ్మరి దేవదాస్, మల్యాల మనోజ్ కాంగ్రెస్ మండల కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ బోర్డు కార్యదర్శిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

- టీ న్ ఎస్ ఫ్ రాష్ట్ర బాద్యులు పర్లపల్లి రవీందర్ విద్యార్థుల సంక్షేమం కోసం పనిచేస్తున్న కార్యదర్శి అభిలాష్ అభినవ్‌కు సంపూర్ణ మద్దతు: ఎం ఎస్ ఫ్ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థుల సంక్షేమం, భద్రత, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిబద్ధతతో పనిచేస్తున్న ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి అభిలాష్ అభినవ్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని విద్యార్థుల ప్రయోజనా ల కోసం నిష్పక్షపాతంగా పనిచేస్తున్న అధికారులను బెదిరించే ప్రయత్నాలను స హించబోమని తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర బాద్యులు పర్ లపల్లి రవీందర్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సందే కార్తీక్ మాదిగ స్పష్టం చేశారు.ఎన్నో సంవత్సరాలుగా ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కళాశాలల ప్రభావంలో ఉన్న ఇంటర్మీడియట్ విద్యావ్యవస్థలో విద్యార్థుల హక్కులు, భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కార్యదర్శి అభిలాష్ అభినవ్ గారు అనుమతులు లేని కళాశాలలపై జరిమానాలు విధించడం, అగ్నిమాపక భద్రతకు సంబంధించిన ఫైర్ ఎన్ఓసీ నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు తీసుకోవడం, విద్యార్థుల భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై కఠినంగా వ్యవహరించడం వం టి చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ఆయనపై ఒత్తిడి తీసుకురావడాన్ని తీవ్రం గా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.ప్రైవేటు జూనియర్ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (టీపీజేఎంఏ) పేరుతో కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యదర్శిపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారనే ఆరోపణలను వారు ఖండిస్తూ, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్న అధికారులను రాజకీయ లేదా ఇతర ఒత్తిళ్లకు గురిచేయడం సరికాదని పేర్కొన్నారు.ఒక వైపు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నప్పటికీ, మరోవైపు విద్యార్థులపై ఒత్తిడి, వేధింపులు, హాల్‌టికెట్లు నిరాకరించడం, అనుమతులు లేకుండా తరగతులు నిర్వహించడం, ఒకే భవనంలో హాస్టళ్లను నడపడం, ఐఐటీ–జేఈఈ, నీట్, డిఫెన్స్ కోచింగ్ పేరుతో అధిక మొత్తాలు వసూలు చేయడం, అక్రమ అడ్మిషన్లు వంటి ఆరోపణలపై సంబంధిత యాజమాన్య సంఘాలు తగినంతగా స్పందించడం లేదని వారు విమర్శించారు. ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపి, తప్పులు నిర్ధారణ అయిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల ప్రాణాల కంటే ఏదీ ముఖ్యం కాదు. విద్యార్థుల సంక్షేమం, భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు.నిబంధనలను అమలు చేస్తూ విద్యార్థుల ప్రయోజనాల కోసం పనిచేసే అధికారులకు విద్యార్థి సంఘాలుగా అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. కార్యదర్శి అభిలాష్ అభినవ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం, ఆ యన విధులకు ఆటంకం కలిగించే ప్రయత్నాలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న కార్యదర్శికి టీ న్ ఎస్ ఫ్ ఎం న్ ఫ్ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకా న్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వ జూనియర్ కళాశాలలను బలోపేతం చేయాలని కార్యదర్శి అభిలాష్ అభినవ్ గారిని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో టీ న్ స్ ఫ్ రాష్ట్ర నాయకుడు చోట గణేష్, ఎం ఎస్ ఫ్ నాయకులు బరిగల వినోద్ మాదిగ, శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం కోసం అమ్మ ఎల్లమ్మ వద్ద బోనాలు

- వినతిపత్రం సమర్పించిన ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు
- 19వ రోజుకు చేరిన సమ్మె

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి)సిరిసిల్ల: ఉద్యోగాల క్రమబద్ధీకరణ, ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం సహా పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 19వ రోజుకు చేరింది. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో ఉద్యోగులు వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భం గా ధర్నా చౌక్ నుంచి రగుడు ఎల్లమ్మ గుడి వరకు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు బోనాలు ఊరేగించారు. అమ్మ ఎల్లమ్మ దేవునికి వినతిపత్రం సమర్పిస్తూ, తమ న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని ప్రార్థించారు. దీర్ఘకాలంగా ప్రజలకు వైద్యారోగ్య సేవలు అందిస్తున్నప్పటికీ తమ సమస్యలు పరిష్కరించబడడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధాన డిమాండ్లు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరిం చాలి.క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తయ్యే వరకు 100 శాతం గ్రాస్ వేతనం చెల్లించాలి.సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమా, హెల్త్ కార్డులు కల్పించాలి.మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, వార్షిక ఇంక్రిమెంట్లు, PRC ప్రయోజనాలు అమలు చేయాలి.పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం చర్చలకు పిలిచే వరకు, శాశ్వత పరిష్కారం వచ్చే వరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని NHM ఉద్యోగ సంఘాల ప్రతినిధులు స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17 వేల మంది ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఈ పోరాటం లో పాల్గొంటున్నారని కార్మిక సంఘాల నాయకులు కడారి రాములు, కొంపెల్లి విజయ్ కుమార్ అన్నారు.

శ్రీభీమేశ్వరస్వామివారినిద ర్శించుకున్న, ప్రభుత్వవిప్ఆది శ్రీనివాస్

వేములవాడ,అక్టోబర్,31:ప్రజాజ్యోతి. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు ఆలయ అర్చకులు, వేద పండితులు 'స్వస్తి' వచనాలతో ఘనంగా స్వాగతం పలికారు. పూజల అనంతరం స్వామివారి మండపంలో వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ డిఈఓ ప్రతాప నవీన్ కుమార్ ఎమ్మెల్యే కి స్వా మివారి శేష వస్త్రాన్ని సమర్పించగా, ఆలయ పిఆర్ఓ పెరిక శ్రీనివాస్ స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

వేములవాడరాజన్న ఆలయవిశ్రాంత ఉద్యోగులకు వీడ్కోలు సత్కారం

వేములవాడ,అక్టోబర్,31 ప్రజాజ్యోతి : శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు మామిడిపల్లి రాములు స్వీపర్ కె. కొమురయ్య వీడ్కోలు సమావేశం శనివారం నాడు ఆలయ అధికారులు ఘనంగా నిర్వహించారు. "టి.ఎన్.జి.ఓస్ స్పెషల్ యూనిట్ మినిస్టీరియల్ & 4వ తరగతి సిబ్బంది యూనియన్" ఆధ్వర్యంలో స్థానిక భీమేశ్వర సదన్ లోని మీటింగ్ హాల్లో ఈ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు విశ్రాంత ఉద్యోగులకు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ డి ఈఓ ప్రతాప నవీన్ కుమార్, ఆలయ సిబ్బందితో కలిసి వారికి శ్రీ స్వామివారి శేష వస్త్రాలు, లడ్డూ ప్రసాదం, రాజన్న జ్ఞాపిక (చిత్రపటం) అందజేసి శాలువాతో సత్కరించారు. ఆలయంలో ఇన్ని రోజులు వారితో కలిసి పనిచేసిన మధురానుభూతులను, ఉద్యోగ ప్రయాణాన్ని సిబ్బంది ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. పదవీ విరమణ పొందిన వీరికి శ్రీ రాజరాజేశ్వర స్వామివారి పరిపూర్ణ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది , పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనది ఎంఈఓ కృష్ణ హరి

► బొప్పాపూర్ ప్రధానోపాధ్యాయురాలు పదవి విరమణ

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాయి ది సయ్యుదు ప్రభుత్వ పాఠశాలలో 40 సంవత్సరాలు సేవలందించి శనివారం పదవి విరమణ చేశారు ఆమె సేవలను మండల విద్యాధికారి కొనియాడారు ఆమె విద్యార్థిని విద్యార్థులను 40 సంవత్సరాలు శ్రద్ధతో చక్కటి క్రమశిక్షణ నైపుణ్యాన్ని అందించి ప్రజాసేవకు సంఘ సేవకు ఎంతోమంది విద్యార్థుల భావితరాలకు జీవం పోసిన ఉపాధ్యాయురాలను ఈ సందర్భంగా అభినందించారు ప్రతి వ్యక్తి ఉద్యోగ విరమణ తప్పనిసరి 40 సంవత్సరాల సేవలందించి ఈరోజు బొప్పాపూర్ లో విరమణ పొందుతున్నందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలకు శుభాకాంక్షలు తెలియజేశారు . అనంతరము వారికి చాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతి సుమను అనిల్ సునీత శైలజ విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సన్మానించి అభినందించారు.

ఇందిరా గాంధీకి ఘన నివాళులు

ధర్మారం,అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి): భారత మాజీ ప్రధాని,దివంగత ఇందిరా గాంధీ 42వ వర్ధంతిని పురస్కరించుకొని ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నివాళులర్పించారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రూప్లా నాయక్ ఆదేశాల మేరకు ధర్మారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మల తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించా రు.దేశ అభివృద్ధికి, ప్రజాసంక్షేమానికి ఆమె చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ధర్మారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యద ర్శి ఒరేం చిరంజీవి, కాంపెల్లి రాజేశం,ఉత్తేమ్ రాజయ్య,వేల్పుల నాగరాజు, మందపెల్లి మల్లేశం, దేవి లావణ్య, పాలకుర్తి సాయి,కట్ట సతీష్, తుమ్మల సంప త్,ఎండీ చున్ను,మేడవేణి హరీష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండడం నేర్చుకోండి

- **బీసీ బిడ్డపై అసూయా తగదు సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు ధ్వజం**

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)

బీఆర్ఎస్ పార్టీ నాయకులకు మతి స్థిమితం తప్పి మాట్లాడుతున్నారని, వారు వెంటనే పిచ్చాసుపత్రిలో చూపించుకోవడం మంచిదని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హైదరాబాద్ లో ప్రెస్ మీట్ పెట్టి కేసీఆర్, కేటీఆర్ల హయాంలో జరిగిన తప్పులను ఎండగడితే బీఆర్ఎస్ నాయకులకు ఎందుకు నొప్పి పుడుతోందో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజాసమస్యలను గాలికి వదిలేసి 'ట్విట్టర్ టిల్లన్న'లా రాష్ట్రమంతా తిరిగే కేటీఆర్, నిరంతరం ప్రజల్లో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి తపించే ఆది శ్రీనివాస్ కాలిగోటికి కూడా సరిపోరని విమర్శించారు.

›› అందుబాటులో ఉండటం నేర్చుకోవాలి

నాలుగుసార్లు ఓడిపోయినా, గెలిచినా ఆది శ్రీనివాస్ ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉన్నారని దేవరాజు గుర్తుచేశారు. కానీ 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన సిరిసిల్ల ప్రజలకు కేటీఆర్ మాత్రం కనిపించకుండా పోయారని, కేటీఆర్ ఇప్పటికైనా ఆది శ్రీనివాస్‌ను చూసి ప్రజలకు అందుబాటులో ఉండడం నేర్చుకోవాలని హితవు పలికారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ అరాచకాలు, దోపిడీకి ప్రజలు గుణపాఠం చెప్పి పాతాళానికి తొక్కారని, మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో మద్యం, డబ్బులు పంచడం ద్వారా వచ్చిన గెలుపును చూసి ఎగిరిపడొద్దని వ్యాఖ్యానించారు. 2029 ఎన్నికల్లో కేటీఆర్ పతనం ప్రారంభమై ఫామ్‌హౌస్‌కే పరిమితం కాబోతున్నారని హెచ్చరించారు.

›› బీసీ బిడ్డపై అసూయ తగదు

వేములవాడ ప్రాంతంలో ఆది శ్రీనివాస్ ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ఒక బీసీ బిడ్డ ఎమ్మెల్యే కావడం చూసి దొరల ఊడిగం చేసే బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎల్‌నినో కరువు ప్రభావానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని బీఆర్ఎస్ నాయకులు మాట్లాడటం వారి అజ్ఞానానికి నిదర్శనమని, ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని స్పష్టం చేశారు.

›› రూ.900 కోట్ల నిధులు ఏమయ్యాయి?

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి ఏడాదికి రూ.100 కోట్ల చొప్పున 9 ఏళ్లలో ఇవ్వాల్సిన రూ.900 కోట్లు ఎటు మళ్లించారో కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆలయాభివృద్ధికి కృషి చేస్తుంటే ఓర్వలేక ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

ఘనంగా ఏఐటీయూసి ఆవిర్భావ దినోత్సవం

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) ఏఐటీయూసీ కార్మిక భవన్ శుభాష్‌నగర్లో, ఏఐటీయూసీ 107 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ. వేణు ఏఐటీయూసీ జెండాను ఎగురవేసి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి. రాములు గారితో కలిసి విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31 న లాలా లజపతి రాయ్ అధ్యక్షతన ఆవిర్భావం జరిగిన నాటినుండి బ్రిటిష్ వారితో సైతం పోరాడి కార్మికుల హక్కుల కోసం, స్వేచ్ఛ, లింగ వివక్ష లేని వేతనం కోసం, సెలవులు, సంగం పెట్టుకొనే హక్కు, కనీసవేతన హక్కు, వేతనాల చెల్లింపు హక్కు, ఉద్యోగ భద్రత హక్కు ఈనాడు 44 కార్మిక చట్టాలు ఉంటే అందులో నుండి 29 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా విభజించి కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక ద్రోహానికి పాల్పడుతూ, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు మార్చడం జరిగింది. సమ్మె చేసే హక్కు, సంగం పెట్టుకునే హక్కు, కనీస వేతనాల చట్టం లాంటివి లేకుండా చేసే ప్రయత్నాలు చేస్తున్నారు, కాంట్రాక్ట్ అని ఔట్ సోర్సింగ్ అని నానా రకాల దోపిడీ పేర్లతో ఈ ప్రజాస్వామ్య దేశంలో ఓటు వేసి గెలిపించిన నాయకులు ప్రజలను దోపిడీ చేస్తున్నారు, కనీస వేతనాలకు నోచుకోక, కుటుంబాలు గడువక, వేతనాలు నెలనెలా రాకున్నా, బతుకులు బాగుపడుతాయో ఏమో ఉద్యోగం పర్మినెంట్ అవుతాదో ఏమో అని ఆశాలు, అంగన్వాడీ లు, ఎన్ హెచ్ ఎం లు, మున్సిపల్, గ్రామపంచాయతి, దేవస్థాన ఉద్యోగులు, అనేక రంగాల వారు ఎదురు చూస్తున్నారు. భవన నిర్మాణ రంగంలో పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేసి, సిరిసిల్ల లో రెగ్యులర్ ALO ను నియమించాలి, పవర్ లూం రంగ కార్మికులకు వర్క్ టు ఓనర్ అమలు చేసి, స్థానిక కార్మికులకే ఇందిరా మహిళా శక్తి చీరలు నడిపించేలా చర్యలు తీసుకోవాలి, హమాలి కార్మికులకు హెల్త్ కార్డులు, ప్రమాద భీమా, ఇన్సూరెన్స్, కల్పించాలని, ఈ సందర్భంగా నాయకులు అన్నారు. ఈ కార్యక్రమం లో తన్నీరు. రామస్వామి, పండుగ. చంద్రయ్య, డప్పు. స్వామి, మాన్వాడ. పరమేశ్వర్, అలుగొండ. ఎల్లయ్య, కొంక. విజయ్, అన్నమనేని. భూదన్న, చీకోటి. రాజు, నీరటి. బాలయ్య, తాటకార్ల. శంకర్, కొత్తపెల్లి. రవిచారి తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు మహిళకు ఘన నివాళి

- **దేశ చరిత్రలో ఇందిరమ్మది చెరగని ముద్ర**
- **వీణవంకలో కాంగ్రెస్ శ్రేణుల స్మరణ**

వీణవంక, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి) భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన స్వర్గీయ ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి అన్నారు.కరీంనగర్ జిల్లా వీణవంక మండల కేంద్రంలో ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ దేశ చరిత్రలో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. దేశ సమగ్రత, ఐక్యత, అభివృద్ధి కోసం ఆమె చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. బ్యాంకుల జాతీయీకరణ, హరిత విప్లవానికి ప్రోత్సాహం, వ్యవసాయ రంగ అభివృద్ధి వంటి చారిత్రాత్మక నిర్ణయాలు దేశ పురోగతికి దోహదపడ్డాయని గుర్తుచేశారు. పేదరిక నిర్మూలన, సామాజిక న్యాయం, మహిళా సాధికారతకు ఆమె అందించిన ప్రాధాన్యతను కొనియాడారు.ఇందిరాగాంధీ ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజాసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గంగాడి రాజిరెడ్డి, గంగాడి తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, సర్పంచులు అందె శ్రీమతి కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండీ రషీద్, మాదాసి సునీల్, మాజీ సర్పంచులు ఎల్లారెడ్డి రమేష్, చిన్నాల ఐలయ్య, కర్ర తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వావిలాల సత్యనారాయణ, ఉపసర్పంచ్ మడ్డి మహేష్, మాజీ ఉపసర్పంచ్ మారముల రాజేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ పేరిట కాంగ్రెస్ రాజకీయ డ్రామాలు

♦ నవంబర్ 5న కరీంనగర్‌లో మహా పాద యాత్రను విజయవంతం చేయండి: డాక్టర్ శిల్పారెడ్డి

కరీంనగర్, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి): రాజ్యాంగ పరిరక్షణ పేరిట కేంద్ర ఎన్నికల సంఘం, ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ అనవసర రాద్ధాంతం చేస్తోందని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ నవంబర్ 5న కరీంనగర్‌లో నిర్వహించనున్న మహా పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మహా పాదయాత్ర సన్నాహాల్లో భాగంగా కరీంనగర్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గుర్రాల నిర్మలారెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని అతిథి హోటల్‌లో నిర్వహించిన సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల సంఘం పై నిరాధార ఆరోపణలు చేస్తూ రాజ్యాంగ సంస్థల ప్రతిష్టను దిగజార్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకే ఎన్నికల వ్యవస్థపై అపనమ్మకం కలిగిస్తోందన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, మేయర్ కొలగాని శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ వై. సునీల్‌రావు, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ మాట్లాడుతూ కాంగ్రెస్ రాజకీయ విధానాలను ప్రజల్లో ఎండగట్టేందుకు నవంబర్ 5న మహా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్పొరేటర్లు, సర్పంచులు, వివిధ మండలాల మహిళా మోర్చా అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

• విద్యార్థులతో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించిన ఉపాధ్యాయులు

వేములవాడ, అక్టోబర్, 31: ప్రజాజ్యోతి. భారతదేశ ఐక్యతా నిర్మాణంలో విశేష కృషి చేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకుని వేములవాడ న్యూ అర్బన్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడంతో పాటు విద్యార్థులతో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమర యోధుడిగా, భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రిగా, తొలి హోంమంత్రిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం వందలాది సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి దేశ ఐక్యతకు బలమైన పునాది వేశారని కొనియాడారు. హైదరాబాద్, జునాగఢ్ సంస్థానాల విలీనంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. దేశ సమగ్రత, ఐక్యత, సార్వభౌమత్వ పరిరక్షణలో పటేల్ చూపిన దృఢ సంకల్పం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు చిన్ననాటి నుంచే జాతీయ సమైక్యతా భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. దేశ ఐక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, కంకెల్కార్ మోహన్, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం

► మాజీ ప్రధాని వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ శ్రేణుల ఘన నివాళులు

సుల్తానాబాద్, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి): భారత మాజీ ప్రధాని, దేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని నెహ్రూ విగ్రహం వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశ సమగ్రత, సమైక్యతను కాపాడటంతో పాటు అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఇందిరా గాంధీ చేసిన కృషి భారత చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు. దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకొని పాలనలో తనదైన ముద్ర వేశారని గుర్తుచేశారు. ప్రజల సంక్షేమం, దేశ ఐక్యత కోసం ఆమె చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఇందిరా గాంధీ ఆశయాలు, సిద్ధాంతాలు, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజాసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కౌన్సిలర్లు ఈర్ల స్వరూప శేఖర్, గాదాసు మంజుల రవీందర్, చిలుక సతీష్, కల్లెపల్లి జానీ, సర్పంచులు గుండేటి దేవేందర్, ఓగుల పూజా రాజేందర్, కర్రె గట్టయ్య, నామని రాజిరెడ్డి, మేకల పోచాలు, కర్రె కవిత కుమార్, కాంగ్రెస్ నాయకులు అమిరిశెట్టి రాజలింగం, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం.డి. మోబిన్, పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వందేమాతరం చిత్రలేఖన పోటీల్లో పారమిత విద్యార్థినికి ప్రథమ బహుమతి

కరీంనగర్, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): కరీంనగర్ ఫిలింభవన్ లో ప్రజ్ఞాభారతి ఆధ్వర్యంలో నిర్వహించిన వందేమాతరం గీతం సార్ధ శతాబ్ది ఉత్సవాల చిత్రలేఖన పోటీల్లో పారమిత హెరిటేజ్ పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థిని హాజికా అబిద్ ప్రథమ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపి కృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు. ఇలాంటి పోటీలు విద్యార్థుల్లో సృజనాత్మకత, దేశభక్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

దేశ సమైక్యతకు కృషి చేద్దాం

♦ కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో దేశ సమైక్యత, సమగ్రతను పెంచేందుకు అందరం కృషి చేద్దామని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. శనివారం దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐడీఓసీలో జాతీయ ఐక్యతా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్.. అధికారులు, సిబ్బంది చేత రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐకమత్యం భద్రతను కాపాడేందుకు అంకితమవుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పటేల్ ముందు చూపు, కార్యదక్షతతో సంస్థానాలను దేశంలో విలీనం చేశారన్నారు. కుల మతాలు, ప్రాంతాలకు అతీతంగా అలాంటి మహనీయులు చూపిన బాటలో నడుస్తూ దేశ అభివృద్ధిలో అందరం పాలు పంచుకుందామని కలెక్టర్ పేర్కొన్నారు. డీఆర్ఓ స్వామి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రుక్మాపూర్ లో ఇందిరాగాంధీ వర్ధంతి

చొప్పదండి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): దేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ 42వ వర్ధంతి సందర్భంగా చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా గాంధీ కేవలం ఒక నాయకురాలు మాత్రమే కాదు, భారతదేశ రూపురేఖలను మార్చిన ధీశాలి అని అన్నారు. దేశ సమగ్రత, సార్వభౌమాధికారం కోసం తన ప్రాణాలనే త్యాగం చేసిన అమరజీవి అని పేర్కొన్నారు. బ్యాంకుల జాతీయీకరణ, హరిత విప్లవం, బంగ్లాదేశ్ విముక్తి పోరాటం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు ఆమె పరిపాలనా దక్షతకు నిదర్శనం అన్నారు. గరీబీ హఠావో నినాదంతో పేదరిక నిర్మూలనకు ఆమె చేసిన కృషి దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందని చెప్పారు. ఆమె చూపిన ధైర్యం, దేశభక్తి నేటి తరానికి ఆదర్శం అని కొనియాడారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రె ప్రేమలత, ఉప సర్పంచ్ కోటగిరి తిరుపతి, ఆర్నకొండ సింగిల్ విండో చైర్మన్ మనోహర్, చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత, వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస, చొప్పదండి సింగిల్ విండో వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చందు, నాయకులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు

ఇల్లందకుంట, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కనుమల్ల సంపత్ ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధికి ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ సమగ్రత, ఐక్యత కోసం ఆమె చేసిన కృషిని, ధైర్యసాహసాలను స్మరించుకున్నారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గూడెపు ఓదెలు, గ్రామ శాఖ అధ్యక్షులు మూడేళ్ల రమేష్, భోగం సాయిరాం, బండి మల్లయ్య, తోడేటి కిషన్, లక్ష్మాజిపల్లి గ్రామ సర్పంచ్ ముష్కి కుమారస్వామి, ఆర్య రమేష్ రెడ్డి, ధార రమేష్, జక్కు కుమారస్వామి, కీటిక తిరుపతిరెడ్డి, చల్లూరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

కరీంనగర్, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవల చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన జన్మదినాన్ని జాతీయ ఐక్యతా దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన

► పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించిన అదనపు జిల్లా న్యాయమూర్తి స్వప్న రాణి

పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 31, ప్రజా జ్యోతి: బాలల హక్కుల పరిరక్షణ, లైంగిక వేధింపుల నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అదనపు జిల్లా న్యాయమూర్తి స్వప్నరాణి అన్నారు. సురక్షిత్ బచ్పన్ అభియాన్ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా నిమ్మనపల్లిలోని పల్లవి పాఠశాలలో పోక్సో చట్టం–2012, బాలల హక్కులు, వ్యక్తిగత భద్రతపై నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, వేధింపులు ఎదురైతే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. బాలల సహాయం కోసం 1098, ఉచిత న్యాయ సహాయం కోసం 15100 టోల్‌ఫ్రీ నంబర్లను సంప్రదించాలని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీనిజ కోహిర్కర్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు శ్రీనివాస్, సంకీర్తన, నరేష్, మహిళా న్యాయవాదులు శరత్, ఝాన్సీ, డీసీపీఓ సిబ్బంది రామ, కల్పన, శ్యామల, పాఠశాల కరస్పాండెంట్ శోభారాణి, ప్రిన్సిపాల్ వాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్, ఎస్పీ మహేష్ బీ. గీతేలకు తెలుగు ఫోక్ అసోసియేషన్ ఆహ్వానం

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్, జిల్లాఎస్పీ మహేష్ బీ గీతే లకు ఆవిర్భావ వేడుకల ఆహ్వాన పత్రిక అందజేసిన తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ప్రతినిధులు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్, జిల్లా ఎస్పీ మహేష్ బీ. గీతేలను శనివారం మర్యాదపూర్వకంగా తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రోగ్రాం ఇన్చార్జి ఎండి సత్తార్ లు కలిసి నవంబర్ 3వ తేదీ మంగళవారం నిర్వహించనున్న తెలుగు ఫోక్ అసోసియేషన్ – తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ వేడుకలకు హాజరు కావాలని నిర్వాహకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. తెలుగు ఫోక్ అసోసియేషన్, తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోక్ ఇండస్ట్రీ రాష్ట్ర అధ్యక్షుడు పత్తిపాటి రమణాకర్, ఉపాధ్యక్షుడు జి.ఎల్. నాందేవ్, ప్రచార కార్యదర్శి ఆకునూరి దేవయ్య, సభ్యులు ఎడుమల శ్రీధర్ రెడ్డి, మాట్ల తిరుపతి, నక్క శ్రీకాంత్, మ్యూజిక్ డైరెక్టర్లు కాయితోజు ప్రవీణ్, సాంబారి నవీన్, వేముల సతీష్, శ్రీరాముల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

- ప్రైవేటు ఆసుపత్రులపై నిరంతర నిఘా ఉంచాలి
- పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదు
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర

పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 31, ప్రజా జ్యోతి: గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ప్రైవేటు ఆసుపత్రులపై నిరంతర నిఘా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వై. పవిత్ర అధికారులను ఆదేశించారు. పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని ఉల్లంఘిస్తూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ఆసుపత్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం పెద్దపల్లిలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఆమె ఆధ్వర్యంలో నిర్వహించిన పీసీపీఎన్‌డీటీ జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మి భవాని మాట్లాడుతూ సమావేశానికి హాజరైన అతిథులను ఆహ్వానించి, పీసీపీఎన్‌డీటీ చట్టం, దాని అమలు, సంబంధిత సేవల గురించి వివరించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలను అరికట్టేందుకు ప్రతి నెలా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో ఫారం ఎఫ్ రికార్డులను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఐఆర్‌సీఎస్‌కు చెందిన కె. రాజగోపాల్ మాట్లాడుతూ లింగ నిష్పత్తిలో వ్యత్యాసం ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, పర్యవేక్షణను మరింత పెంచాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు గుర్తిస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఆతుల్య మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో పాటు ప్రైవేటు ఆసుపత్రుల సిబ్బందికి పీసీపీఎన్‌డీటీ చట్టంపై తగిన శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేస్తూ ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఆడ, మగ అనే వివక్ష లేకుండా సమానత్వ భావనను పెంపొందించాలని కోరారు. డెకాయ్ ఆపరేషన్ల ద్వారా నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ఆసుపత్రులను గుర్తించి, వాటిపై క్షుణ్ణంగా విచారణ చేపట్టాలని తెలిపారు. జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్ఓ) తిరుమల మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నివారణపై పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ రెడ్డి, గైనకాలజిస్టులు, పీడియాట్రిషియన్లు, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ ఆతుల్య, డిప్యూటీ డీఈఎంవో అనిల్ కుమార్, డీపీహెచ్‌వో దయామణి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధి స్వప్న రెడ్డి, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

బొప్పాపూర్ విద్యార్థులు క్షేత్ర పర్యటనలు

ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 31 ప్రజా జ్యోతి ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ పీఎంసీ పాఠశాల విద్యార్థుల విద్యార్థులు శనివారం రోజు క్షేత్ర పర్యటనలకు పొలాస వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు వీరికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు సందర్శించిన విద్యార్థిని విద్యార్థులు జగిత్యాల పొలాస వ్యవసాయ శాస్త్రవేత్త అసిస్టెంట్ ప్రొఫెసర్ పెంజర్ల రవి అన్నపూర్ణ విద్యార్థి విద్యార్థులకు నూతన వారిని వరి వంగడాల మీద వాటిపైన వ్యాధులకు పెస్టిసైడ్స్ వాడే విధానము వ్యవసాయ పరికరాల పైన సమతుల్యమైన వరి వంగడాలను, రేన్ గేజ్ మీటర్ను ,భూసార పరిరక్షణ కేంద్రంలోని మట్టి నమూనా సేకరణ విధానాన్ని వాతావరణ మార్పుల పైన క్షుణ్ణంగా విద్యార్థి విద్యార్థులకు వివరించారు. కరీంనగర్ లోని ఇండస్ట్రియల్ డైరీని పరిశీలించి పరికరాలను వ్యవసాయ పనిముట్లను ఉపాధి పరిశ్రమ కేంద్రాన్ని పరిశీలించారు అక్కడే పరికరాల పైన క్షుణ్ణంగా అధ్యయనం చేశారు . ఉపాధ్యాయులు ఇన్స్ట్రక్టర్ సంగీత ,బాబు ఉపాధ్యాయులు సదానందం, బాలయ్య, రమేష్, భాస్కర్ రెడ్డి , మంజుల, ఉమామహేశ్వరి, తొమ్మిది పది తరగతిలో విద్యార్థులు విద్యార్థులు పర్యటించారు.

ఇందిరా గాంధీకి ఘన నివాళులు

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 31, (ప్రజాజ్యోతి): శనివారం భారత తొలి మహిళా ప్రధానమంత్రి, దివంగత ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కరీంనగర్ నాలుగో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదె శివరాం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గాదె శివ రాం మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత పరిరక్షణకు ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు నేటికీ స్మరించుకోదగినవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్ర హరీష్ గౌడ్, మురళి, క్రాంతి, అనుముల తిరుపతి, లచ్చాయ, పెంతల వంశీ, సాయిని అశోక్, ఎర్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు పరిరక్షణ కోసం ఢిల్లీకి కదలుదాం

- ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాలి
- సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రావు

కొనరావుపేట, అక్టోబర్.31 (ప్రజాజ్యోతి)

ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు పునాది అని, ఆ హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని కొనరావుపేట మండలం కొలనూర్ సింగిల్ విండో చైర్మన్ బొమ్మన భాస్కర్ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఫిరోజ్ పాషా,నాయకులు బండ నరసయ్య యాదవ్,అన్నారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం ఢిల్లీలో నిర్వహించనున్న కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు, ప్రతి ఒక్కరికీ ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు అందరూ ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. ఓటు హక్కు విషయంలో ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు, రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఏక్తా నగర్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించిన ర్యాకల్ దేవ్ పల్లి సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్

ఎలిగేడు అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) గుజరాత్ రాష్ట్రంలోని నర్మద జిల్లా ఏక్తా నగర్‌లో ఉన్న భారత ఉక్కు మనిషి, దేశ తొలి ఉప ప్రధానమంత్రి, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం పరిధిలోని ర్యాకల్ దేవ్ పల్లి గ్రామ సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏక్తా దివస్ కార్యక్రమంలో భాగంగా గుజరాత్‌లో పర్యటిస్తున్న వారు సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను స్మరించుకున్నారు. దేశంలోని వివిధ సంస్థానాలను ఏకం చేసి అఖండ భారతదేశ నిర్మాణంలో పటేల్ పోషించిన పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. దేశ సమైక్యత, సమగ్రత, ఐక్యత కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

యూరిన్ పరీక్షలతో గంజాయి సేవించిన ముగ్గురి గుర్తింపు

- గంజాయి వినియోగంపై ప్రత్యేక నిఘా.. ఆధునిక టెస్టింగ్ కిట్లతో పోలీసుల తనిఖీలు
- చందుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె. రవీందర్

కొనరావుపేట,అక్టోబర్.31 (ప్రజాజ్యోతి)

చందుర్తి సర్కిల్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగానికి అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు చందుర్తి సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. రవీందర్ తెలిపారు. చందుర్తి, రుద్రంగి, కోనరావుపేట మండలాల పరిధిలో గంజాయి నిర్మూలన లక్ష్యంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. ఇందులో భాగంగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో గంజాయి సేవించినట్లు అనుమానించిన ముగ్గురిని గుర్తించి, తదుపరి చట్టపరమైన చర్యల్లో భాగంగా న్యాయస్థానానికి తరలిస్తున్నట్లు పేర్కొన్నారు. గంజాయి వినియోగదారులను గుర్తించేందుకు పోలీసు శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోందని ఇందులో భాగంగా నూతనంగా అందుబాటులోకి వచ్చిన 'యూరిన్ టెస్ట్ ఈ–జెడ్ స్ప్లిట్ కీ డ్రగ్ స్క్రీన్ కిట్ల' ద్వారా అనుమానితులకు పరీక్షలు నిర్వహిస్తున్నమని ఈ కిట్ల సహాయంతో మూత్ర నమూనాల్లో గంజాయిలో ఉండే ప్రధాన రసాయన పదార్థమైన టెట్రాహైడ్రోకాన్నబినాల్ ఆనవాళ్లను ప్రాథమికంగా గుర్తిస్తున్నట్లు సీఐ వివరించారు.ఇదే క్రమంలో సనుగుల గ్రామ శివారులో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా, అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకున్నమని. అలాగే సనుగుల గ్రామంలోని జమ్మిగద్దె వద్ద నిర్వహించిన తనిఖీల్లో మరుపాక గ్రామానికి చెందిన మరో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని కూడా అదుపులోకి తీసుకొని ముగ్గురికి యూరిన్ టెస్ట్ కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించగా, వారి మూత్ర నమూనాల్లో టిహెచ్సి ఆనవాళ్లు ఉన్నట్లు పరీక్షల్లో పాజిటివ్ గా నిర్ధారణ కాగా దీంతో వారు గంజాయి సేవించినట్లు ప్రాథమికంగా గుర్తించి, న్యాయస్థానానికి తరలించడం జరుగుతుందని సీఐ తెలిపారు.ఈ ప్రత్యేక తనిఖీల్లో చందుర్తి ఎస్సై రమేష్ తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఎస్సై రమేష్ ను, పోలీస్ సిబ్బందిని సర్కిల్ ఇన్ స్పెక్టర్ కె. రవీందర్ అభినందించారు.గంజాయి వినియోగానికి అలవాటు పడిన వారిని కేవలం చట్టపరంగా శిక్షించడమే కాకుండా, వారిలో మార్పు తీసుకువచ్చి సాధారణ జీవితంలోకి తీసుకురావడం కూడా పోలీసు శాఖ లక్ష్యమని సీఐ పేర్కొన్నారు. గంజాయి వినియోగం వల్ల యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు.

>> **గంజాయి సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలి**

గంజాయిని విక్రయించినా, కొనుగోలు చేసినా, రవాణా చేసినా, సేవించినా చట్టప్రకారం చర్యలు తప్పవని సర్కిల్ ఇన్ స్పెక్టర్ కె. రవీందర్ హెచ్చరించారు. గంజాయి అక్రమ కార్యకలాపాలపై పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో ఎక్కడైనా గంజాయి విక్రయాలు, రవాణా లేదా వినియోగం జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో గంజాయి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీఐ కోరారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిని కలిసిన ఏఎంసీ చైర్మన్

ఇల్లంతకుంటఅక్టోబర్31(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతగిరి సాహిత్య వినయ్ కుమార్ వైస్ చైర్మన్ గుండ్రెడ్డి భారత్ రెడ్డి శనివారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆర్ టీ ఏ మెంబెర్ శ్రీనాథ్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచం అందజేసి వారి ప్రమాణస్వీకార కార్యక్రమనికి రావాల్సిందిగా ఆహ్వానించారు.

సర్దార్ వల్లభాయ్ సేవలు శ్లాఘనీయం

- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

గోదావరిఖని, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి): సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు శ్లాఘనీయమని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. సమైక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి,భారత తొలి ఉప ప్రధానమంత్రి గా సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి అనేక సేవలు అందించారని ప్రశ్నించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనం గా నివాళులర్పించారు.దేశ సమగ్రత,ఐక్యత,సమైక్యత కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి,డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య,మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ముస్తఫా పాల్గొన్నారు.

డ్రగ్స్ వ్యతిరేక ప్రచారానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

గోదావరిఖని, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి): యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్,గంజాయి తదితర మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టి,డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జమాఅతె ఇస్లామీ హింద్ గోదావరిఖని యూనిట్ అధ్యక్షులు సయ్యద్ జావిద్ అక్మల్ హుస్సేని, ఉపాధ్యక్షులు ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ పిలుపునిచ్చారు.శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.జమాఅతె ఇస్లామీ హింద్ గోదావరిఖని యూనిట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 31 నుంచి నవంబర్ 11 వరకు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు.దీనిలో భాగంగా డ్రగ్స్ అక్రమ విక్రయాలు,రవాణా,వినియోగాన్ని అరికట్టేందుకు పోలీస్ యంత్రాంగం,సంబంధిత ప్రభుత్వ శాఖలు కఠిన చర్యలు చేపట్టాలని కోరారు.యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు విద్య, క్రీడలు, ఉపాధి అవకాశాల ద్వారా సానుకూల వాతావరణాన్ని కల్పించాలని సూచించారు.ఈ సామాజిక ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు,యువత,విద్యార్థులు,తల్లిదండ్రులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.విలేకరుల ఈ సమావేశంలో నాయకులు సయ్యద్ జావిద్ అక్మల్ హుస్సేని అధ్యక్షులు,జీ ఐ హెచ్ గోదావరిఖని యూనిట్ ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ ఉపాధ్యక్షులు జె ఐ హెచ్ గోదావరిఖని యూనిట్ ముహమ్మద్ ముస్తఫా ఉపాధ్యక్షులు షరయీ పంచాయత్ మసూద్ అహ్మద్ ఖాన్ అధ్యక్షులు ఏం పై జె ఉజేర్ మజహరుద్దీన్ అధ్యక్షులు ఐ వై ఎం ఫాజిల్ అహ్మద్ ఖాన్ అధ్యక్షులు ఎస్ ఐ ఓ అఫ్రోజ్,మెరాజ్,మజారుద్దీన్ జమాఅత్ రుక్నులు,సభ్యులు మహిళా విభాగం,జీ ఐ హెచ్ ప్రతినిధులు జీసాబిరా నాజ్, ఆయిషా సిద్దిఖా,హమీదా బేగం,గౌహర్ అంజుమ్, నూర్జహాన్,జాహెద్,నాజియా సజిదా,తహ్రీమ్,సబా,సుమయ్యా పాల్గొన్నారు.

నీటి పొదుపుపై విద్యార్థుల గళం.. ధర్మారంలో అవగాహన ర్యాలీ

ధర్మారం, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి): ఎల్‌నినో ప్రభావాలతో భవిష్యత్తులో తలెత్తే నీటి కొరతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ధర్మారం మండల కేంద్రంలోని సాయి మణికంఠ మోడ్రన్ హైస్కూల్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ధర్మారం ప్రధాన కూడళ్లలో ర్యాలీ చేపట్టి నీటి సంరక్షణ ఆవశ్యకతను వివరిస్తూ నినాదాలు చేశారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని, ప్రతి నీటి చుక్కను భవిష్యత్తు అవసరాల కోసం కాపాడుకోవాలని ప్రజలకు సందేశమిచ్చారు. "నీటిని కాపాడుకుందాం – భవిష్యత్తును రక్షించుకుం దాం", "నీటి ప్రతి చుక్క అమూల్యం" వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం కల్పించారు. పాఠశాల కరస్పాండెంట్ జైన సురేష్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ జైన రమాదేవి మాట్లాడుతూ.. నీరు మానవ మనుగడకు అత్యంత కీలకమని, భవిష్యత్తులో నీటి కొరతను నివారించేందుకు ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే పర్యావరణ పరిరక్షణ, నీటి పొదుపు పై అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జైన సురేష్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ జైన రమాదేవి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

ముస్తాబాద్, అక్టోబర్ 31(ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బందనకల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 25 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చిగురు నరేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామంలో విద్యుత్ సరఫరా సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఎంతగానో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి, బందనకల్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల నరసింహులు, కస్తూరి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు వెంకటరెడ్డి, యాదగిరి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటస్వామి, వెంకటేష్, రమేష్ రెడ్డి, ప్రశాంత్, సెస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించాలి

- ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ AISB రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్

కొత్తపల్లి/అక్టోబర్ 31,(ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ AISB రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న యూనివర్సిటీలకు అధిక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రీసెర్చ్ స్కాలర్లకు గతంలో ఇచ్చిన విధంగా స్కాలర్షిప్లు ఫెలోషిప్లు ఇవ్వడం లేదని చాలాచోట్ల కుదించారని తక్షణమే గతంలో ఇంకా ఇచ్చిన విధంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా విఫలమయ్యాయని దుయ్యబట్టారు. విద్యార్థిని విద్యార్థులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక హామీలు ఎన్నికల సమయంలో ఇచ్చారని కానీ వాటిని నేడు నెరవేర్చడంలో తీవ్రంగా విఫలమయ్యాయని విమర్శించారు. ఇదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తే పెద్ద ఎత్తున AISB ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఈ గణేష్ సురేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి కథనానికి స్పందించిన అధికారులు

- నిర్మాణ పనులు నిలుపుదల
- పర్మిషన్ తీసుకొని పనులు ప్రారంభించలని కోరిన అధికారులు

ప్రజాజ్యోతి
అక్రమ నిర్మాణం పై నోటీసులు ఇచ్చిన అధికారులు

తిమ్మాపూర్ అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):–కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామపంచాయతీ పరిధిలో పర్మిషన్ లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న ఇంటి పనులకు ప్రజాజ్యోతి శుక్రవారంనాటి దినపత్రికలో ని కథనానికి స్పందించినా అధికారులు శనివారం ఉదయం 11 గంటలకు పనులను నిలిపి వారి వద్ద ఉన్న తట్ట పర సామాగ్రి ని అధికారులు తమావెంట తీసుకెళ్లారు పర్మిషన్ తీసుకోని పనులు ప్రారంభించలని తెలిపారు.

బావిలో పడి వృద్ధుడు మృతి

ఇల్లందకుంట అక్టోబర్ 31(ప్రజా జ్యోతి): శ్రీరాములపల్లి గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బోగ వీరస్వామి (83) ప్రమాదవశాత్తు తన ఇంటి ఆవరణలోని బావిలో పడి మృతి చెందారు.వివరాల్లోకి వెళితే.. బోగ వీరస్వామి వృద్ధాప్యం, కంటిచూపు మందగించడంతో అక్టోబర్ 30వ తేదీ సాయంత్రం 4:30 గంటల సమయంలో ప్రమాదవశాత్తు బావిలో పడిపోయి మృతి చెందినట్లు సమాచారం. మృతుడి కుమారుడు బోగ సూర్యప్రకాష్ ఇచ్చిన వివరాల మేరకు ఇల్లందకుంట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పాస్టర్ శేఖర్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా

- పరామర్శించిన జిల్లా పాస్టర్స్ కమిటీ సభ్యులు

కొనరావుపేట, అక్టోబర్. 31(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా పాస్టర్స్ కమి టీ సభ్యులు కొనరావుపేట మండల కేంద్రానికి చెందిన పాస్టర్ గంగాధరి శేఖర్ ఇటీవల ఆపరేషన్ ఐ చికిత్స పొందుతూ ఇంటికి రావడంతో పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ధైర్యం చెబుతూ, క్రైస్తవ సంఘం తరఫున ఎల్లప్పుడూ అండ గా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా పాస్టర్స్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. క్రైస్తవ సమాజంలో పాస్టర్ల సేవలు ఎంతో విలువైనవ ని, ప్రజలకు ఆధ్యాత్మిక మార్గదర్శకత్వం అందిస్తూ, విశ్వాసం, ప్రేమ, సేవాభావంతో సంఘ అభివృద్ధికి పాస్టర్లు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. దేవుని సేవలో ఎన్నో సవాళ్లు, ఇబ్బందులు ఎదురైనా విశ్వాసంతో ముందుకు సాగడం గొప్ప విషయమని అన్నారు. ఒకరి కష్టాన్ని మరొకరు తమ కష్టంగా భావించి పరామర్శించడం, ఆపద సమయంలో తోడుగా నిలవడం క్రైస్తవ ఐక్యతకు నిజమైన నిదర్శనమని తెలిపారు. క్రైస్తవ సంఘం కేవలం ఆరాధనలకే పరిమితం కాకుండా, ప్రేమ, ఐక్యత, పరస్పర సహకారం, సేవాభావంతో ఒక కుటుంబంలా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పాస్టర్ గంగాధరి శేఖర్ త్వరగా కోలుకుని ఆరోగ్యంగా ఉండాలని, దేవుని కృప, ఆశీర్వాదాలు ఆయన కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేకంగా ప్రార్థించారు. కష్టసమయాల్లో పాస్టర్లకు, వారి కుటుంబాలకు జిల్లా పాస్టర్స్ కమిటీ ఎల్లప్పు డూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాస్టర్స్ కమిటీ అధ్యక్షుడు జీవన్ ఇండియా, ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజేష్, ఉపాధ్యక్షుడు ఎలీషా, సహాయ కార్యదర్శి నతానియల్, జోషెప్, ప్రభుదాస్, ఫ్రాన్సిస్, విద్యానందం, జిల్లా మీడియా కన్వీనర్ కులేరి కిషోర్ కుమార్ తదితర ప్రతినిధులు, పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

అంబేద్కర్ చిత్రపటంపై వివాదం..

- రంగంలోకి ఏసీపీ మాధవి
- బతుకమ్మ వేడుకల సమయంలో అంబేద్కర్ విగ్రహానికి వస్త్రం కప్పివేశారంటూ ఫిర్యాదు
- ఆరుగురిపై కేసు నమోదు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఏసీపీ మాధవి.. ఫొటోలు, వీడియోల సేకరణ

వీణవంక, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి) రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని వస్త్రంతో కప్పి అవమానించారనే ఆరోపణలు వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో వివాదానికి దారితీశాయి. ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు ఆరుగురిపై వీణవంక పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మామిడాలపల్లి గ్రామ బస్టాండ్ కూడలి వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన కోసం గతంలో శంకుస్థాపన చేసిన స్థలంలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. అయితే అక్టోబర్ 10న ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సందర్భంగా కొందరు మహిళలు బతుకమ్మ ఆడుకునే సమయంలో అంబేద్కర్ చిత్రపటాన్ని వస్త్రంతో కప్పివేశారని గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధి దరిపెల్లి సురేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్ ప్రశ్నించగా సంబంధిత మహిళలు నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని, చిత్రపటాన్ని అక్కడి నుంచి తొలగించాలని పేర్కొన్నారని ఫిర్యాదులో ఆరోపించారు. ఈ మేరకు కల్లెపు కోమల, కల్లెపు అమృతమ్మ, గొట్టిముక్కుల విమల, అపరాద రాజేశ్వరి, చింతల నిర్మల, కరాద వనజలపై పోలీసులు కేసు నమోదు చేసి ఎక్స్‌ప్రెస్ ఎఫ్ఐఆర్ జారీ చేశారు. కేసు దర్యాప్తు అధికారిణి హుజురాబాద్ ఏసీపీ వి. మాధవి సంఘటనా స్థలాన్ని పరిశీలించి, సాక్షులను విచారించారు. ఘటనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు తదితర ఆధారాలను సేకరించారు. దర్యాప్తులో వెల్లడయ్యే వాస్తవాల ఆధారంగా చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతుండటంతో గ్రామంలో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

కరీంనగర్‌లో 41.73 శాతానికి పెరిగిన కన్విక్షన్ రేటు

- 840 కేసుల్లో నేర నిరూపణ.. ఏడుగురికి జీవిత ఖైదు
- పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

కరీంనగర్ క్రైం, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):నేరస్తులకు శిక్షలు పడేలా కేసులను పటిష్ఠ సాక్ష్యాధారాలతో నిరూపించడంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పురోగతి సాధించినట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025లో 33.70 శాతంగా ఉన్న కన్విక్షన్ రేటు 2026లో 41.73 శాతానికి పెరిగింది. ఈ ఏడాది పరిష్కారమైన 2,013 క్రిమినల్ కేసుల్లో 840 కేసుల్లో నేరం రుజువైంది. వీటిలో ఏడు హత్య కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు విధించారు. తాజాగా హత్యాయత్నం కేసులో అనుముల తిరుపతికి మూడేళ్ల జైలు శిక్ష, హత్య కేసులో ఆసాది కమలాకర్‌కు జీవిత ఖైదు విధిస్తూ న్యాయస్థానాలు తీర్పునిచ్చాయి. దీంతో ఈ ఏడాది నేర నిరూపణల సంఖ్య 25కు చేరింది. కేసుల దర్యాప్తు, నేర నిరూపణలో కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శాలువాలతో సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. కమిషనరేట్ పరిధిలో 7,398 డీడీ కేసులు పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. బాధితులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యమని సీపీ పేర్కొన్నారు.

ఖైదీలకు ఉచిత న్యాయ సేవలపై అవగాహన

కరీంనగర్ క్రైం, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):కరీంనగర్ జిల్లా జైలులో ఖైదీలకు న్యాయ సేవలపై అవగాహన కల్పించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) ఆధ్వర్యంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యశ్వంత్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లీగల్ ఎయిడ్ కౌన్సిల్ టి. మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జైలులోని ములాఖత్ గది వద్ద ఏర్పాటు చేసిన లీగల్ ఎయిడ్ హెల్ప్ డెస్క్ను వారు పరిశీలించారు. అనంతరం ఖైదీలను ఉద్దేశించి యశ్వంత్ సింగ్ మాట్లాడుతూ.. ఆర్థిక స్థోమత లేని విచారణ ఖైదీలకు, శిక్ష అనుభవిస్తున్న వారికి ఉచిత న్యాయ సహాయం పొందడం రాజ్యాంగబద్ధమైన హక్కు అని తెలిపారు. న్యాయ సేవాధికార సంస్థ చట్టం కింద అందించే ఉచిత న్యాయవాది సేవలు, బెయిల్ పొందే విధానాలు, లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కార మార్గాలను వివరించారు. ఖైదీలు తమ సమస్యల పరిష్కారానికి డీఎల్ఎస్ఏ అందించే ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లీగల్ ఎయిడ్ కౌన్సిల్ టి. మహేష్ మాట్లాడుతూ.. న్యాయ సహాయం అవసరమైన ఖైదీలకు ఉచిత న్యాయ సేవలు అందించే విధానాన్ని వివరించారు. ఖైదీలు అడిగిన పలు న్యాయపరమైన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జైలు పర్యవేక్షణాధికారి బి. విజయ్ దేని, జైలర్లు జి. లక్ష్మీనారాయణ, బి. రమేష్, డిప్యూటీ జైలర్ కె. అనిల్ కుమార్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపాలిటీ నిధుల లెక్కలు చెప్పాలి

- ఆర్టీఐ ద్వారా వివరాలు కోరిన బీజేపీ నాయకులు.. కమిషనర్ కు దరఖాస్తు

సుల్తానాబాద్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి):సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి విడుదలైన నిధులు, వాటి వినియోగంపై పూర్తి వివరాలు వెల్లడించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కమిషనర్ టి. రమేష్ కు సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ఫారం–ఏ ద్వారా దరఖాస్తు సమర్పించారు. ఫిబ్రవరి 17, 2026 నుంచి నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన అనంతరం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఇప్పటివరకు ఎంతమేర నిధులు విడుదలయ్యాయి? ఏయే అభివృద్ధి పనులకు ఎంత మొత్తం కేటాయించారు? ఇప్పటివరకు ఎంత ఖర్చు చేశారు? ఇంకా ఎంత నిధులు మిగిలి ఉన్నాయి? చేపట్టిన, పూర్తయిన పనుల వివరాలు ఏమిటి? తదితర అంశాలపై సమగ్ర సమాచారాన్ని అందించాలని కోరారు. ఈ సందర్భంగా కూకట్ల నాగరాజు మాట్లాడుతూ ప్రజాధనం ఏ మేరకు అభివృద్ధి పనులకు వినియోగించారో తెలుసుకునే హక్కు ప్రజలకు ఉందన్నారు. మున్సిపాలిటీలో చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించిన నిధుల కేటాయింపులు, ఖర్చుల వివరాల్లో పారదర్శకత ఉండాలని పేర్కొన్నారు. ప్రజల సొమ్ముకు పాలకవర్గం పూర్తి జవాబుదారీగా ఉండాలని, అభివృద్ధి పనుల లెక్కలు ప్రజల ముందు ఉంచాలని అన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఉద్దేశంతోనే ఆర్టీఐ చట్టం ద్వారా వివరాలు కోరినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లంక శంకర్, బీజేపీ జిల్లా కోశాధికారి కామిని రాజేంద్రప్రసాద్, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు చిట్టవేణి సదయ్య, ప్రధాన కార్యదర్శి గుడ్ల వెంకటేష్, ఉపాధ్యక్షులు భూసారపు సంపత్, గజబింకర్ పవన్, నాయకులు బుర్ర సతీష్ గౌడ్, పేరుక రమేష్, అరవింద్ రెడ్డి, అమీరిశెట్టి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పేద, దళిత, బీసీ విద్యార్థులకు అన్యాయం చేయొద్దు

- లా సీట్లను వెంటనే భర్తీ చేయాలి!

గంగాధర 31 అక్టోబర్ (ప్రజా జ్యోతి): కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శాతవాహన యూనివర్సిటీలో బీఫార్మసీ, ఎం ఫార్మసీ కోర్సుల తరహాలోనే, లా మరియు వివిధ పీజీ కోర్సుల్లో మిగిలి పోయిన సీట్లకు తక్షణమే స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించాలని శనివారం గంగాధర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గంగాధర ప్రవీణ్ డిమాండ్ చేశారు. బీఫార్మసీలో కన్వీనర్ నియమ నిబంధనలు కాదని స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించిన వీసీ, లా కోర్సుల విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.బీఫార్మసీలో మొత్తం 60 సీట్లకు గాను కేవలం 38 సీట్లు మాత్రమే మూడు రోజుల కౌన్సిలింగ్ ద్వారా భర్తీ అయ్యాయని ప్రవీణ్ గుర్తు చేశారు. మిగిలిన సీట్లకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తే కేవలం ఐదుగురు విద్యార్థులు మాత్రమే చేరారని, అలాగే ఎం ఫార్మసీలో మిగిలిన సీట్లకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించినా ఒక్క విద్యార్థి కూడా అడ్మిషన్ తీసుకోలేదన్నారు.వీటికి అయిన ఖర్చు దాదాపు లక్ష రూపాయల పైనే ఉంటుందని ఆయన తెలిపారు. ఇంత ఖర్చు చేసి ఫార్మసీ సీట్లకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించిన వర్సిటీ అధికారులు, గత సంవత్సరం నుంచి విద్యార్థుల నుంచి ప్రధాన డిమాండ్ ఉన్నప్పటికీ లా కోర్సుల సీట్ల భర్తీకి ఎందుకు ముందుకు రావడం లేదని నిలదీశారు.ప్రస్తుత విద్యాసంవత్సరంలో లా పీజీ కోర్సుల్లో మిగిలిన సీట్లకు వెంటనే స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించాలని కోరినా పట్టించుకోకపోవడం ఈ ప్రాంత పేద, దళిత, గిరిజన, బీసీ విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేయడమే అవుతుందని ప్రవీణ్ ఆందోళన వ్యక్తం చేశారు. వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ తన నియంతృత్వ పోకడలను వీడి వెంటనే లా, ఇతర పీజీ కోర్సులకు స్పాట్ కౌన్సిలింగ్ చేపట్టాలని డిమాండ్ చేశారు. వర్సిటీలో జరుగుతున్న పొరపాట్లను ముఖ్యమంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఎండగడతామని ఆయన హెచ్చరించారు.ఇదే క్రమంలో యూనివర్సిటీలో కొందరు దళితులుగా చలామణి అవుతూ, తమ స్వార్థపూరిత పదవుల కాంక్షతో దళిత, బీసీ విద్యార్థులను బెదిరించేలా వ్యవహరిస్తున్నారని ప్రవీణ్ మండిపడ్డారు. ఇలాంటి బెదిరింపులను దళిత సమాజం ఎంతమాత్రం చూస్తూ ఊరుకోదని అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ స్పష్టం చేశారు.

అమెరికా పర్యటన ముగించుకుని పెద్దపల్లికి చేరుకున్న దాసరి

- మాజీ ఎమ్మెల్యేకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఘన స్వాగతం

పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 31, ప్రజా జ్యోతి: అమెరికా పర్యటన ముగించుకుని శనివారం పెద్దపల్లికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ దాసరి మనోహర్ రెడ్డికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఆయన రాక సందర్భంగా పెద్దపల్లి బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాలతో సత్కరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ తమ నాయకుడికి స్వాగతం పలకడంతో బస్టాండ్ పరిసరాల్లో సందడి నెలకొంది.అనంతరం దాసరి మనోహర్ రెడ్డి పట్టణంలోని కూడలి వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అమెరికా పర్యటన ముగించుకుని స్వస్థలానికి చేరుకున్న తమ నాయకుడిని కలిసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చాయి. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మా గ్రామ ప్రజల భూ సమస్య తీరేది ఎన్నడు

- రైతులకు, ప్రజలకుకల్లాల భూమి అవసరాలకు అన్ని అడ్డంకులే
- తాసిల్దార్ కు రైతులసమస్య తీర్చాలని వినతిపత్రం

ముత్తారం అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) మండలంలోని ఓడేడు గ్రామంలోని రైతులు, మరియు ప్రజల అవసరాల కొరకు భూమి కావాలని నిర్ణయించుకున్న ప్రజలకు గత కొన్ని సంవత్సరాల నుండి అష్ట కష్టాలు ఎదురవుతున్నాయి.. ప్రభుత్వాలు మారిన నాయకులు మారిన ఈ గ్రామ ప్రజల కష్టాలు మాత్రం తీరడం లేదని గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం ఒక వ్యక్తికి చెందిన భూమి అమ్ముతున్న క్రమంలో గ్రామ ప్రజల అవసరాల కొరకు గ్రామానికి చెందిన రైతుల అవసరాలకు మరియు ప్రజలకు అందుబాటులో ఉంటుందని భూ యజమానికి ఆ డబ్బులు చెల్లిస్తామని తెలిపి ఎవరు కొనవద్దని గ్రామ ప్రజలందరూ ఏకధాటిగా పార్టీలకతీతంగా తీర్మానం చేసుకున్నారు. కానీ కొందరు వ్యక్తులు ఈ భూమిపై కన్నేసి కొనే ప్రయత్నం చేస్తే గ్రామ ప్రజలు మూకుమ్మడిగా జరిగిన విషయాన్ని తెలిసి భయానపెట్టిన డబ్బులను వాపసు ఇప్పించారు. ఇదే క్రమంలో గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఇదే భూమి కొని రిజిస్ట్రేషన్ చేసుకోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేసి ఆ డబ్బులు వాపస్ తీసుకోమని చెప్పి భూమిని గ్రామ ప్రజలందరి అవసరాలకు గ్రామం తరపున డబ్బులు చెల్లిస్తామని తెలిపిన ఆ వ్యక్తులు వినకుండా పట్టా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో గ్రామ ప్రజలందరూ ముత్తారం తాసిల్దారు కి మా గ్రామ ప్రజల సమస్యను తీర్చాలని ప్రజల అవసరాలకు నిమిత్తం ఆ భూమిని వేరే వ్యక్తులకు రిజిస్ట్రేషన్ పట్టా, లాంటి లావాదేవీలు జరగకుండా చేయాలని తాసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ విషయంపై తాసిల్దార్ విచారణ జరుపుతామని తెలిపారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ.. మా గ్రామ రైతులకు, ప్రజల అవసరాల నిమిత్తం ఖరీదు ప్రకారమే తీసుకుంటాము అని తెలిపి, స్వతగా కాకుండా ఎవరు కొనొద్దు అని తీర్మానం చేసుకొన్న ఆ యొక్క భూమిని గ్రామ రైతులకు, ప్రజలకు అవసరాలకు వినియోగపడేటట్లు మాకు న్యాయం చే యాలని ముత్తారం తాసిల్దార్ కి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా అన్ని పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఓదెల తహసిల్దార్ ఎండి షఫీకి ఘన సన్మానం

- రంగు రవి. తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్ట్రీ రీయర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు

కాల్వ శ్రీరాంపూర్ అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి) ఓదెల మండల తహసిల్దార్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎండి. షఫీని .కాల్వ శ్రీరాంపూర్ మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ .తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు .రంగురవతో పాటు పలువురు శనివారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి శాలువలతో సత్కరించి అభినందించారు.

పోలీస్ అమరవీరులకు కొవ్వొత్తుల ర్యాలీతో నివాళి

కరీంనగర్ క్రైం, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం రాత్రి కరీంనగర్‌లో భారీ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.తెలంగాణ చౌక్ నుంచి పోలీస్ కమిషనరేట్‌లోని అమరవీరుల స్థూపం వరకు ర్యాలీ సాగింది.పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఏసీపీలు, వివిధ మతాల పెద్దలు,విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. సీపీ మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని అన్నారు.దేశవ్యాప్తంగా గత ఏడాది విధి నిర్వహణలో 154 మంది పోలీసులు అమరులయ్యారని,వారిలో తెలంగాణకు చెందిన వారు ముగ్గురని తెలిపారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఇప్పటివరకు 47 మంది పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు.పోలీసులకు ప్రజలు సహకరించాలని,పిల్లలను పోలీస్ యూనిఫాం సేవల్లో చేరేలా ప్రోత్సహించాలని కోరారు.

ఎల్‌నినో ప్రభావాన్ని తట్టుకునేలా పంటల సాగు చేపట్టాలి

- మండల వ్యవసాయ అధికారి మహేష్

ఎండపల్లి, అక్టోబర్ 31, ప్రజా జ్యోతి మండలంలోని పడకల్ గ్రామంలో శనివారం ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు భూసార పరిరక్షణ, సేంద్రియ వ్యవసాయం, వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కామల్ల మహేష్ మాట్లాడుతూ.. భూసారాన్ని కాపాడేందుకు సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలని, క్రమం తప్పకుండా మట్టి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్నందున రైతులు ఆరుతడి పంటల సాగుతోపాటు పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తూ సాగు చేపడితే వాతావరణ ప్రతికూల పరిస్థితులను కొంతవరకు అధిగమించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మౌనిక, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ అన్వేష్, సర్పం చ్ బెడ్డల ప్రవీణ్, ఉప సర్పంచ్ గాదె విజయ, స్థానిక రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల సంక్షేమమే లక్ష్యం.. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం

- సర్పంచ్ చేపూరి లచ్చయ్య,

ధర్మారం, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి): ధర్మారం మండలం కటికనపల్లి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను గ్రామ సర్పంచ్ చేపూరి లచ్చయ్య, వార్డు సభ్యుడు మానుపాటి సాయిలు సందర్శించి పాఠశాల నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేసి, భోజనం నాణ్యతగా అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థులకు విద్యాబోధనతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు నేర్పించాలని సూచించారు. పాఠశాల పరిసరాలను చదును చేయించి, అసంపూర్తిగా ఉన్న ప్రహరీ గోడ నిర్మాణాన్ని పూర్తి చేయిస్తామని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన ఏ సమస్య ఉన్నా గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

కాసారపు నాగలక్ష్మి రాజాగౌడ్ ఉద్యోగ విరమణ మహోత్సవం

రాయికల్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) రాయికల్ మండలం ఇటిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన కాసారపు నాగలక్ష్మి రాజాగౌడ్ ఉద్యోగ విరమణ మహోత్సవ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, జిల్లా ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు, రాయికల్ మండల శాఖ అధ్యక్షులు నిగ భూమేశ్వర్, మాజీ ఎంపీటీసీ రాధ ఆదిరెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ వేముల ప్రతాప్ రెడ్డి, మాజీ చైర్మన్ అనుపురం లింబాద్రి గౌడ్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఆత్మచైర్మన్, ప్రజాప్రతినిధులు, పలువురు మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో బదిలీలు, ఉద్యోగ విరమణలు సహజమని, ఎక్కడ పనిచేసినా అంకితభావం, నిబద్ధతతో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. కాసారపు నాగలక్ష్మి రాజాగౌడ్ తన ఉద్యోగ జీవితంలో అందించిన సేవలను కొనియాడారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆమె భావి జీవితం అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం ఆమెను శాలువాలతో ఘనంగా సత్కరించి, మెమొంటోలు, బహుమతులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ భగవద్గీతను బహూకరించి నాగలక్ష్మి రాజాగౌడ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాయికల్, మల్యాల మండలాల ఎంఈవోలు రాఘవులు, శ్రీనివాస్, పీజీ హెచ్ఎం బోగ రమేష్, శ్రీనివాస్ రెడ్డి, టీజీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు నూనావత్ రాజు, టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుంగూరి సురేష్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, పీఆర్టీయూ నాయకులు పొన్నం రమేష్ గౌడ్, కన్నవేని మల్లారెడ్డి, గాజెంగి రాజేశం, గంగరాజం, టీపీయూఎస్ నాయకులు చెరుకు మహేశ్వర శర్మ, గుర్రం సత్యనారాయణ, పుల్లె రమేష్, శాంతయ్య తదితరులతో పాటు ఉపాధ్యాయులు వేల్పుల స్వామి యాదవ్, ఎద్దండి రమేష్, ముక్కెర శేఖర్, హన్మంతరావు, జియావుద్దీన్, ముజాహిద్, స్వర్ణలత, శ్రీలత, లక్ష్మమ్మ, రాజం పాల్గొన్నారు.

సమానత్వమే సమాజ అభివృద్ధికి పునాది

ఎండపల్లి, అక్టోబర్ 31 ప్రజా జ్యోతి మండలంలోని పడకల్ గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. సర్పంచ్ బెద్దల ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ సమానత్వమే సమాజ అభివృద్ధికి పునాది అని, రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులు, సామాజిక సమానత్వం, హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్ స్పెక్టర్ అన్వేష్, ఎస్సీ, ఎస్టీ అబ్జర్వర్, బీసీ సంఘం, ఎస్సీ మాల సంఘం, అంబేద్కర్ సంఘం నాయకులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో 'చాయ్ పే చర్చ'

మల్లాపూర్, అక్టోబర్ 31, ప్రజాజ్యోతి మండలంలోని వాల్గొండ గ్రామంలో బీజేపీ మల్లాపూర్ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం 'చాయ్ పే చర్చ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ ప్రతిష్ఠ అంతర్జాతీయ స్థాయిలో పెరిగిందని, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతిపక్ష పార్టీలు రాజకీయ లబ్ధి కోసం దేశంలో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. విదేశీ శక్తుల ప్రోద్బలంతో దేశంలో అస్థిరతకు ప్రయత్నించే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనురావు, పూదరి అరుణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, మల్లాపూర్ మండల ఇన్‌చార్జి నరేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఐసిఐలో బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డు పొందిన విస్డం విద్యార్థిని మన్నా మోబిన్

- అతిపిన్న వయసులోనే ప్రొవిజినల్ ట్రైనర్ గా ఘనత
- అభినందించిన పాఠశాల యాజమాన్యం

రాయికల్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) ఇంపాక్ట్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ (ఐసిఐ) మంచిర్యాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన (ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్) శిక్షకుల సదస్సు లో 13 సంవత్సరాల అతి చిన్న వయసు గల శిక్షకురాలిగా ఉన్నత పాఠశాలకు చెందిన మనోబిన్ బెస్ట్ పర్ఫార్మెన్స్ ఆఫ్ ది ఇయర్ గా ఎంపికయ్యారు. విస్డం హైస్కూల్ రాయికల్ కు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని మన్నా మోబిన్ ప్రొఫెషనల్ ట్రైనర్ ఆఫ్ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం లో పాల్గొన్న 30 మందిలో బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు పొందింది. ఇందులో పాల్గొన్న 30 మంది 35 సంవత్సరాల పైబడిన వారు కావడం గమనార్హం. ట్రైనింగ్ పూర్తి చేసుకొని తాను చదువుతున్న విస్డం పాఠశాలలో గోల్ సెట్టింగ్, టైమ్ మేనేజ్మెంట్ అనే విషయం పైన విద్యార్థులకు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం జరిగింది . ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎ.ఎం.రాజు రెడ్డి ఆమెను ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ మన్నా మోబిన్ అనే విద్యార్థిని నర్సరీ నుండి నేటి వరకు మా పాఠశాలలోనే విద్యనభ్యసిస్తుందని, విద్యార్థులకు చదువుతోపాటు, స్టేజి ఫియర్ పోగొట్టే విధంగా ప్రతిరోజు పబ్లిక్ స్పీకింగ్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థి యొక్క సర్వాంగీన వికాసమే నిజమైన అభివృద్ధి అని, మా పాఠశాల యొక్క మోటో "మీ పిల్లలను మాకు ఇవ్వండి. నాయకులుగా తిరిగి తీసుకెళ్లండి" (గివ్ యువర్ చైల్డ్... టేక్ బ్యాక్ ఆస్ ఎ లీడర్) అని అన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి లో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నివేదిత రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

► రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

కోరుట్ల రూరల్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వరి కోతలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుట్ల పట్టణ బీజేపీ యువమోర్చా అధ్యక్షుడు దమ్మ సంతోష్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతులు తమ కష్టార్జిత ధాన్యాన్ని దళారులను నమ్మి తక్కువ ధరలకు విక్రయించి నష్టపోవద్దని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించి, తమ కష్టానికి తగిన ప్రతిఫలం పొందేలా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు వరి ధాన్యంపై ప్రకటించిన బోనస్‌తో పాటు కనీస మద్దతు ధరను కూడా రైతులకు అందించాలని అన్నారు. ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు తగిన సౌకర్యాలు లేక రైతులు ఇబ్బందులు పడకుండా, రాష్ట్రవ్యాప్తంగా అవసరమైన ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను యుద్ధప్రాతిపదికన ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని దమ్మ సంతోష్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల ప్రయోజనాలను కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

♦ ఖేత్ బచావ్ అభియాన్ లో సూచించిన వ్యవసాయాధికారి అక్షిత

బుగ్గారం, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటలు సాగు చేయాలని వ్యవసాయాధికారి అక్షిత సూచించారు. శనివారం సిరికొండ గ్రామంలో ఖేత్ బచావ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు పంటల మార్పిడి, నీటి పొదుపు, భూసార పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంది, పెసర, మినుము, శనగ, జొన్న, మొక్కజొన్నతో పాటు నువ్వులు, కుసుమ వంటి పంటలు సాగు చేయాలని సూచించారు. భూసార పరీక్షలు చేయించుకొని సాయిల్ హెల్త్ కార్డుల ఆధారంగా ఎరువులు వినియోగించాలని, పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలియదున్నాలని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవాలని, ఆయిల్ పామ్ సాగుపై కూడా రైతులు దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గజ్జెల విజయ్, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్, ఆయిల్ పామ్ ప్రతినిధి రమణ, రైతులు పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలందించడమే సహకార సంఘం లక్ష్యం

• సంఘ అధ్యక్షులు తంగేళ్ల రమేష్

రాయికల్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) అల్లీపూర్ సహకార సంఘాన్ని ఆర్థికంగా మరింత అభివృద్ధి చేయడంతో పాటు, రైతులకు మెరుగైన సేవలందించేందుకు పాలకవర్గం నిరంతరం కృషి చేయాలని సంఘ అధ్యక్షులు తంగేళ్ల రమేష్ అన్నారు. శనివారం సంఘ కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన సేవలను అందించడంలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. పాలకవర్గ సభ్యుల సలహాలు, సూచనలతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. సంఘ పరిధిలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఎరువుల నిల్వలను అందుబాటులో ఉంచుతామని, త్వరలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని వెల్లడించారు. రైతులకు బంగారు ఆభరణాలపై రుణాలు అందిస్తున్నామని, ఇతర బ్యాంకులతో పోలిస్తే డిపాజిట్లపై అధిక వడ్డీ అందిస్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు కొండల్ రెడ్డి, ఎల్లయ్య, వేణురావు, బాలయ్య, సుజాత, వరమ్మ, రాజబోసు, మల్లేశం, రాజేశం, సంఘ కార్యదర్శి ఉపేందర్ రావు, సిబ్బంది సురేష్, గంగాధర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి

- కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి
- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

కోరుట్ల,అక్టోబర్ 31 ప్రజాజ్యోతి మెట్ పల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి అవసరమైన అన్నిఏర్పాట్లను పూర్తి చేసి, ఆసుపత్రిని ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.ఆసుపత్రిలో అవసరమైన మౌలిక సదుపాయాలు,వైద్య పరికరాలు, ఇతర సౌకర్యాలను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనిసూచించారు.అనంతరం కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వఆసుపత్రిని కలెక్టర్ సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాలు, వైద్య సిబ్బంది హాజరు, మందుల లభ్యత తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యులు, వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. వైద్యం కోసం వచ్చే ప్రజల పట్ల వైద్యులు,సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, రోగులకు సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు.విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సదుపాయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆసుపత్రుల్లో పారిశుద్ధ్యం, రోగులకు అవసరమైన సౌకర్యాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఆ ర్డీఓ నరసింహారావు, కోరుట్ల ఆర్డీఓ జి వాకర్ రెడ్డి, వైద్యులు, వైద్య సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ రక్షణ సేన కోరుట్ల నియోజకవర్గ ట్రెజరర్‌గా ఎండీ అజర్ భాయ్ నియామకం

- కోరుట్ల నియోజకవర్గంతో పాటు మండల కమిటీలను ప్రకటించిన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- పార్టీ బలోపేతమే లక్ష్యంగా నూతన కమిటీల ఏర్పాటు
- వివిధ హోదాల్లో పలువురికి బాధ్యతలు

Telangana Rakshana Sena

కోరుట్ల, అక్టోబర్ 31 ప్రజాజ్యోతి తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీని క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేసే దిశగా పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా జగిత్యాల జిల్లాలోని కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గానికి నూతన కమిటీని ప్రకటిస్తూ ఈ నెల 30న హైదరాబాద్‌లో అధికారిక నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకాల్లో భాగంగా కోరుట్ల నియోజకవర్గ ట్రెజరర్‌గా ఎండీ అజర్ భాయ్‌ను నియమించారు.కోరుట్ల నియోజకవర్గంలో పార్టీ ఆర్థిక వ్యవహారాల నిర్వహణ, పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన ఆర్థిక సమన్వయం, సంస్థాగత కార్యకలాపాల్లో భాగస్వామ్యం వంటి బాధ్యతలను అజర్ భాయ్‌కు అప్పగించారు. బీసీ ముస్లిం సామాజిక వర్గానికి చెందిన అజర్ భాయ్‌కు నియోజకవర్గ స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది.పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జారీ చేసిన నియామక ఉత్తర్వుల ప్రకారం కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జిగా డాక్టర్ రాఘవేందర్ రావు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా చెట్లపెల్లి సుకేందర్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మారుసాయి రెడ్డి, నియోజకవర్గ ప్రెస్ రిలేషన్స్ బాధ్యతల్లో లింగంపెల్లి ప్రణీత్, ట్రెజరర్‌గా ఎండీ అజర్, జాయింట్ సెక్రటరీగా ఐ. రేండ్ల రాజన్న, మహిళా అధికార ప్రతినిధిగా చెట్లపెల్లి మీనా సుకేందర్, నియోజకవర్గ కమిటీ సభ్యుడిగా ఐ. కొండ రవికుమార్‌లను నియమించారు.

›› కోరుట్ల మండల కమిటీ ప్రకటన

కోరుట్ల నియోజకవర్గంతో పాటు మండల స్థాయిలోనూ పార్టీ కమిటీలను ఏర్పాటు చేశారు. కోరుట్ల మండల అధ్యక్షుడిగా అడ్డగట్ల సంతోష్, మండల ప్రధాన కార్యదర్శిగా మోత్కూరి శివ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆచ చంద్రశేఖర్‌లకు బాధ్యతలు అప్పగించారు.

›› మల్లాపూర్ మండల కమిటీ ఏర్పాటు

మల్లాపూర్ మండలంలో పార్టీ కార్యకలాపాలను విస్తరించేందుకు నూతన కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా దేశెట్టి కిరణ్, మండల ప్రధాన కార్యదర్శిగా తొట శ్రీనివాస్ గౌడ్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీగా సుదాల నాగరాజు, మండల జాయింట్ సెక్రటరీగా అరెల్లి మహేష్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

›› పార్టీ బలోపేతానికి నూతన బాధ్యతలు

తెలంగాణ రక్షణ సేనను గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు విస్తరించడంతో పాటు పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కమిటీల ఏర్పాటు దోహదపడనుంది. వివిధ సామాజిక వర్గాలకు చెందిన నాయకులకు బాధ్యతలు అప్పగిస్తూ పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు నియామక ఉత్తర్వుల ద్వారా స్పష్టమవుతోంది.కోరుట్ల నియోజకవర్గంలో అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ట్రెజరర్, జాయింట్ సెక్రటరీలు, అధికార ప్రతినిధులు, కమిటీ సభ్యులతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేయడం ద్వారా పార్టీ కార్యకలాపాలకు ఒక వ్యవస్థను రూపొందించారు.నూతనంగా ట్రెజరర్‌గా నియమితులైన ఎండీ అజర్ భాయ్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలియజేస్తున్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కోరుట్ల నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ అభివృద్ధికి, సంస్థాగత బలోపేతానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షిస్తున్నారు. హైదరాబాద్‌లో అక్టోబర్ 30, 2026న తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంతకంతో ఈ నియామక ఉత్తర్వులు వెలువడ్డాయి.

తాళ్ళ ధర్మారంలో 'ఖేత్ బచావో అభియాన్'

- ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన

బీర్ పూర్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి): తాళ్ళ ధర్మారం గ్రామ పంచాయతీలో మండల వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతి ఆధ్వర్యంలో రైతులకు 'ఖేత్ బచావో అభియాన్' (నేల సంరక్షణ), ఎల్ నినో ప్రభావం మరియు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి తిరుపతి మాట్లాడుతూ.. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి భూసార పరీక్షల ఆధారంగా సేంద్రియ, జీవ ఎరువులను వినియోగించాలని, పంట మార్పిడి పద్ధతులు పాటిస్తూ వరి కొయ్యలను కాల్చకుండా కుళ్ళింపజేయాలని సూచించారు. ఎల్ నినో ప్రభావం వల్ల భూగర్భ జలాలు తగ్గినందున రైతులు పూర్తిగా వరి వేయకుండా, నీటి లభ్యతను బట్టి పెసర్లు, మినుములు, జొన్నలు, పొద్దుతిరుగుడు, వేరుశనగ వంటి ఆరుతడి పంటలు లేదా ప్రభుత్వ ప్రోత్సాహం ఉన్న తోటల సాగు వైపు మొగ్గు చూపి అధిక లాభాలు పొందాలని కోరారు. ఖర్చులు తగ్గించుకోవడానికి నేలకు మేలు చేసే బయో ఎరువులను వాడాలన్నారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి భీమేష్ మాట్లాడుతూ.. నీటి పొదుపు కోసం ఇంకుడు గుంతలు తవ్వుకోవాలని, రాయితీ పశుగ్రాసం కోసం క్షేత్ర సహాయకుడి వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారి వినోద్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పాలకవర్గ సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జోగి రెడ్డి, చల్ల లక్ష్మణ్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

మహిళా సంఘం భవన నిర్మాణ ఎంపీ ల్యాడ్స్ నిధుల ప్రొసీడింగ్ అందజేసిన డా . బోగ శ్రావణి

రాయికల్, అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామ మహిళల చిరకాల వాంఛ నెరవేరే దిశగా మహిళా సంఘం భవన నిర్మాణానికి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు భవన నిర్మాణానికి సంబంధించిన అధికారిక ప్రొసీడింగ్ కాపీని బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డా. బోగ శ్రావణి మహిళా సంఘం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా డా. బోగ శ్రావణి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల బలోపేతానికి, మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి ప్రత్యేక భవనం ఎంతో అవసరమని అన్నారు. మహిళల అభ్యున్నతి, గ్రామాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా సహకారం అందించిన ఎంపీ ధర్మపురి అరవింద్‌కు మహిళా సంఘం సభ్యుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజల అవసరాలను గుర్తించి, కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల బీజేపీ అధ్యక్షులు ఆకుల మహేష్, మండల ప్రధాన కార్యదర్శి వట్టిమల్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కోల శంకర్, కంటే భూమేష్, రవి కిరణ్, నరేష్, ఎర్రరెడ్డి, గంగారెడ్డి, హరీష్, పార్టీ కార్యకర్తలు, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.